క్లుప్తంగా

ఆదిత్యున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి



ఎమ్మెల్యే గణేష్‌కు జ్ఞాపిక అందజేస్తున్న వెంకటేశ్వరరావు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ గురువారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయ సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వరరావు, అర్చకులు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. కార్యక్రమంలో అర్చకులు మాధవశర్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



వాలీబాల్ కిట్ అందజేస్తున్న ఎంపీటీసీ సతీష్

లావేరు: యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని లావేరు–2 ఎంపీటీసీ సభ్యుడు ఇనపకుర్తి సతీష్ అన్నారు. లావేటిపాలెం గ్రామానికి చెందిన యువతకు గురువారం వాలీబాల్ కిట్ అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సగరపు దోని, తాటిశెట్టి నరేష్, సగరపు గోవింద్, లంకలపల్లి భాస్కరరావు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

లావేరు: లావేరు శాఖా గ్రంథాలయంలో గురువారం స్వామివివేకానంద జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు ఎ.గడ్డెయ్య పాల్గొన్నారు.

వైభవంగా రంగనాథస్వామి ఊరేగింపు



స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు

జి.సిగడాం: మండల కేంద్రం జి.సిగడాంలో రంగనాథస్వామి ఆలయం వద్ద ధనుర్మాసం సందర్భంగా గురువారం తిరువీధి నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

అరసవల్లి: నగరంలోని ఏఎస్ఎన్ కాలనీలో 33 కె.వి.సబ్‌స్టేషన్ మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డివిజినల్ ఈఈ బయ్యన్నాయుడు, డీ–2 ఏఈ సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తిలక్‌నగర్, డీసీసీబీ కాలనీ, సానావీధి, కొన్నావీధి, గోవింద్‌నగర్, ఇందిరానగర్ కాలనీ, బొందిలీపురం, కత్తెర వీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆకట్టుకున్న రామకౌండిన్య నృత్య ప్రదర్శన



కూచిపూడి ప్రదర్శన చేస్తున్న రామకౌండిన్య

శ్రీకాకుళం కల్చరల్: తమిళనాడు రాష్ట్రం కరూరులోని పశుపతేశ్వరస్వామి దేవాలయంలో శ్రీకాకుళం నగరానికి చెందిన రామకౌండిన్య నృత్య ప్రదర్శన ఇచ్చారు. ఈ నెల 6 నుంచి 10 వరకు జరిగిన ఆలయ ఆరుద్ర దర్శన నాట్యాంజలి నృత్యోత్సవాలలో భాగంగా రఘుపాత్రుని శ్రీకాంత్ శిష్యుడైన రామకౌండిన్య కూచిపూడి నృత్యంతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా రామకౌండిన్యను ప్రొఫెసర్ డాక్టర్ శిలోగనాథన్ సత్కరించారు.

నీలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని పెద్దబరాటం వీధిలో నీలమ్మతల్లికి గురువారం పాలతో అభిషేకం చేశారు. ఆలయ అర్చకులు పెంట కిరణ్ శర్మ నేతృత్వంలో అమ్మవారిని ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. అనంతరం కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు బరాటం సాయిరాజ్, భక్తులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్: వప్పంగిలో యువజనోత్సవ ర్యాలీ



శ్రీకాకుళం న్యూకాలనీ: ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో వివేకానంద విగ్రహం ఎదుట ఎన్‌సీసీ క్యాడెట్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డాక్టర్ పోలినాయుడు



శ్రీకాకుళం అర్బన్: గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసిన స్టార్ వాకర్స్ ప్రతినిధులు

వివేకానంద బోధనలు ఆదర్శనీయం

- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం అర్బన్:

స్వామి వివేకానంద చెప్పిన సూక్తులు, బోధనలు నేటి యువతకు ఆదర్శమని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా గురువారం స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ జామి భీమశంకరరావు అధ్యక్షతన సూర్యమహల్ కూడలి వద్ద వివేకానంద విగ్రహానికి మంత్రి ధర్మాన, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ధర్మాన మాట్లాడుతూ విపత్కర పరిస్థితులు ధైర్యంగా ఎదుర్కొని గొప్పగా జీవించేందుకు వివేకానంద సూక్తులు మార్గదర్శకాలుగా నిలుస్తాయన్నారు. అనంతరం వివేకానంద రూపధారిణి కూన శ్రీలత, భారతమాత పాత్రధారిణి యస్.అమృతను ధర్మాన అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, తహశీల్దార్ కె.వెంకటరావు, ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి, సురంగి మోహనరావు, మండవిల్లి రవి, అంబటి శ్రీను, ఊన్న నాగరాజు, బరాటం లక్ష్మణరావు, ఎస్.వి.రమణ మాదిగ, గుత్తి చిన్నారావు, మహీబుల్లా ఖాన్, యోగా రామారావు, మండపల్లి రామకృష్ణ, ధర్మాన ఉదయ్ భాస్కర్, చల్లా శ్రీనివాసరావు, అరవల రవీంద్ర, అంధవరపు సంతోష్, బగాది లక్ష్మణరావు, ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, పి.జగన్మోహనరావు, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: స్వామి వివేకానంద ఆశయాలు ఆచరణీయమని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. రణస్థలం ఎంపీపీ కార్యాలయం ఆవరణంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ధనుంజయరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మహంతి పెదరామినాయుడు, మింది శ్రీనివాస్, మహంతి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం అర్బన్: స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం అర్బన్: జిల్లా కేంద్ర గ్రంథాలయములో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్‌రాజు, డిప్యూటీ లైబ్రేరియన్ వి.వి.జి.ఎస్.శంకరరావు, లైబ్రేరియన్ ఎస్.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: స్వామి వివేకానందుని రచనలు, సందేశాలు భావితరాలకు స్ఫూర్తి సందేశం ఇస్తున్నాయని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పథక సంచాలకులు డాక్టర్ డి.వి.విద్యాసాగర్ అన్నారు. శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా దినోత్సవంగా గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసిన వాకర్స్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం కో–ఆర్డినేటర్ కె.వి.ఉజ్వల్, స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్లు జి.ఇందిరాప్రసాద్, గుడ్ల సత్యనారాయణ, వాకర్స్ ఇంటర్నేషనల్ ముఖ్య కో–ఆర్డినేటర్ పి.జి.గుప్తా, ఎన్. సి.సి.అధికారులు డాక్టర్ వై. పోలినాయుడు, హవల్దార్ మల్లేశ్వరరావు, స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు బి.వి.రవిశంకర్, గోలీ సంతోష్, సింహాద్రి వేణుగోపాల్, డాక్టర్ గంజి ఎజ్రా, బి.దేవీప్రసాద్, గోలీ ఉమామహేశ్వరరావు, ఎం.మల్లిబాబు, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు వి.జగన్నాథనాయుడు, ఎస్.అప్పలనాయుడు, గురు ఆనందరావు, ఐ.కె.రావు, బెండి శివప్రసాద్, ఊన్న నాగభూషణ్, నల్లబాటి కృష్ణమూర్తి పాల్గొన్నారు.



శ్రీకాకుళం అర్బన్: గాంధీ మందిరంలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు హారికా ప్రసాద్



ఎచ్చెర్ల: ధర్మవరం శాఖా గ్రంథాలయంలో వివేకానంద చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: స్వామి వివేకానంద యువతకు ఆదర్శప్రాయుడని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కె.ఎన్.ఎస్.వి ప్రసాద్(హారికా ప్రసాద్) అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నగరంలోని శాంతినగర్ కాలనీలోని గాంధీ స్మారక మందిరంలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు వావిలపల్లి జగన్నాథనాయుడు, డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, పొన్నాడ రవి కుమార్, సభ్యుడు బోగీల ఉమామహేశ్వరరావు, గాంధీ మందిర సభ్యులు భట్లు, పందిరి అప్పారావు, నిక్కు అప్పన్న, రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం : యువత సహకారంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు, న్యాయవాది పేడాడ శ్రీరామమూర్తి అన్నారు. దవళపేటలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కంచరాన రమణ, పేడాడ కృష్ణంరాజు పాల్గొన్నారు.



జి.సిగడాం: దవళపేటలో వివేకానంద చిత్రపటానికి పూలమావేస్తున్న వైఎస్సార్ సీపీ నేత పేడాడ శ్రీరామమూర్తి



రణస్థలం: ఎంపీపీ కార్యాలయం వద్ద వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసుస్తున్న నాయికులు



శ్రీకాకుళం అర్బన్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

సందడిగా సంక్రాంతి సంబరాలు



ముగ్గులపోటీ నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నగరంలోని పాత హౌసింగ్ బోర్డు కాలనీలో ఆక్స్‌ఫర్డ్ స్కూల్ వద్ద గురువారం సంక్రాంతి సంబరాలు సందడిగా సాగాయి. స్కూల్ యాజమాన్యం విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీని నిర్వహించగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు భోగి పండ్లు వేయడం, సంప్రదాయ వంటకాల ప్రదర్శన, గంగిరెద్దు, హరిదాసులతో సందడి వాతావరణం నెలకొంది. జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇ.అనురాధ, శాస్త్రీయ నృత్య కళాకారిణి నీరజా సుబ్రహ్మణ్యం అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అన్నెపు లావణ్య రాణి, ప్రిన్సిపల్ ఎం.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

ఎచ్చెర్ల: ఆరోగ్య సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. గురువారం ఎచ్చెర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్, రాబిస్ వంటి వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఆస్పత్రి ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. సమావేశంలో సంస్థ కన్వీనర్ వైద్యులు కిషోర్ కుమార్, ఎంపీడీఓ కుమార్ పట్నాయక్, తహశీల్దార్ సత్యనారాయణ, సర్పంచ్‌లు జయలక్ష్మీ, దుంప అప్పయ్యమ్మ, నాయకులు దుంప చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ మొదలవలస చిరంజీవి

వెటర్నరీ డైరీ ఆవిష్కరణ

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): నగరంలోని పశుసంవర్ధకశాఖ జిల్లా కార్యాలయంలో గురువారం ఏపీ నాన్ గ్రాడ్యుయేట్స్ వెటర్నేరియన్స్ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్‌ను ఆ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.కిశోర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సక్రమంగా సేవలందించాలన్నారు. ఏపీఎఫ్ఆర్ఎస్ యాప్‌ను క్రమం తప్పకుండా పాటించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నారాయణరావు, శ్రీనివాస్, కిషోర్, మధుసూదనరావు, సింహాచలం, రమేష్, రమణమూర్తి, మల్లేసు, లలిత తదితరులు పాల్గొన్నారు.



డైరీ ఆవిష్కరిస్తున్న పశుసంవర్ధకశాఖ జేడీ, సిబ్బంది

సొంత నిధులతో గ్రావెల్ రోడ్డు

లావేరు : పెదలింగాలవలస సర్పంచ్ లుకలాపు యశోద, ఏఎంసీ మాజీ డైరెక్టర్ లుకలాపు అప్పలనాయుడు సొంత నిధులతో పంచాయతీ పరిధిలోని చినలింగాలవలసలో గురువారం గ్రావెల్ రోడ్డు వేయించారు. స్థానికులు పంట పొలాలకు, శ్మశానానికి వెళ్లేందుకు రోడ్డు లేక ఇబ్బందులు పడేవారు. సమస్య తెలుసుకున్న అప్పలనాయుడు సొంత నిధులతో పెద్దదాలినాయుడు కల్లం నుంచి పెద్ద చెరువు వరకు గ్రావెల్ రోడ్డు వేయడంతో చినలింగాలవలస గ్రామస్తులు, ఎస్సీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వాళ్లే పెదదాలినాయుడు, జగ్గురోతు రాము, మీసాల నారాయణరావు, లంక రామస్వామి, పతివాడు గురునాయుడు, పాపినాయుడు తదితరులు పాల్గొన్నారు.



చినలింగాలవలసలో రోడ్డును వేస్తున్న దృశ్యం

పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి కృషి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గురువారం బాపూజీ కళామందిర్‌లో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు అనిర్వచనీయమన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికుల పాత్ర కీలకమన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో కార్మికులు తమదైన పాత్రను పోషిస్తున్నారన్నారు. శానిటైజేషన్‌లో శ్రీకాకుళం నంబర్ వన్‌గా నిలిచిందని కొనియాడారు. సకాలంలో జీతాలు ఇవ్వడంతోపాటు జీతాలు పెంచామన్నారు. తండేంవలస గార్బేజ్ పనులు మరో ఆరు నెలల్లో పూర్తవుతాయన్నారు. కష్టజీవుల పక్షాన నిలిచే నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. సంక్షేమ పథకాలు ఆపేస్తే ధరలు తగ్గుతాయా అని ప్రశ్నించారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేసి కార్మికులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ జి.వెంకటరావు, కళింగ కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, చల్లా శ్రీనివాస్, డాక్టర్ దానేటి శ్రీధర్, గుడ్ల దాము తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

షిర్డీసాయికి విశేష పూజలు

శ్రీకాకుళం కల్చరల్: జెడ్పీ ఎదురుగా ఉన్న ఏపీహెచ్‌బీ కాలనీలో షిర్డీసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పెంట శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం అభిషేకాలు, మూడురకాల హారతులతో పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



పూజలందుకుంటున్న షిర్డీసాయినాథుడు

వాలీబాల్ పోటీలు ప్రారంభం రేపు

ఆమదాలవలస రూరల్: మండలంలోని గరిమెళ్లకొత్తవలస (జీకేవలస) గ్రామంలో సంక్రాంతి సందర్భంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను శనివారం ప్రారంభిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకుడు, పోటీల నిర్వాహకుడు బగ్గ కుమారస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు ఒక్క రోజులో పగలు, రాత్రి నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.5 వేలు అందజేస్తామన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదన్నారు. జట్ల వివరాలను నమోదు చేసుకోవడానికి 9398141833, 8142936945 నంబర్లను సంప్రదించాలన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

నరుబుజ్జిలి: బ్యాంకుల్లో జరుగుతున్న సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎఫ్ఎల్ మోటివేటర్ సీహెచ్ వెంకటేష్ అన్నారు. మండలంలోని సుభద్రాపురంలో యూనియన్ బ్యాంక్ సారథ్యంలో ఎస్ఎస్‌టీ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. బ్యాంకుల్లో లావాదేలు చేసే సమయంలో గుర్తుతెలియని వ్యక్తులకు ఆధార్, ఖాతా, బ్యాంకు పిన్ నెంబర్లు ఇవ్వొద్దన్నారు. దకరవలస సర్పంచ్ సురవరపు తిరుపతిరావు, గ్రామ వలంటీర్ పావని, సిబ్బంది రామారావు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల వితరణ

జి.సిగడాం : సంక్రాంతి నేపథ్యంలో పెంట గ్రామంలో సర్పంచ్ పున్నాన సోనియా సమక్షంలో జీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పేదలకు వస్త్రాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జీఎంఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మజ్జి మదన్‌మోహన్, నాయకులు పున్నాన అక్కలనాయుడు, పంచాయతీ కార్యదర్శి పాట్నూరు సురేష్‌కుమార్, ఫౌండేషన్ ప్రతినిధులు లావేటి రాజు పాల్గొన్నారు.



పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఘనంగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం

శ్రీకాకుళం కల్చరల్: సద్గురు త్యాగరాజ స్వామి 176వ ఆరాధన ఉత్సవం స్థానిక శ్రీరాజరాజేశ్వరి సంగీత విద్యాపీఠంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పీఠం నిర్వాహకులు సుసరాపు లక్ష్మీ గణపతి శర్మ ఆధ్వర్యంలో ఉదయం త్యాగరాజ స్వామి చిత్రపటంతో తిరువీధి నిర్వహించారు. అనంతరం పంచరత్న సేవ, ఆకొండి శ్రీనివాసరాజారావు గాత్ర కచేరి జరిగింది. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



తిరువీధి నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్మీయ సమ్మేళనం



ఆమదాలవలస రూరల్: ఒకేచోట కలిసిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆమదాలవలస రూరల్: మండలంలో దూసిపేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005–06లో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో గురువారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. సంక్రాంతి సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా పాఠశాల వద్దకు చేరుకుని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆ నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం చదువులు నేర్పిన గురువులకు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పాఠశాల ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించారు. పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. రిటైర్డ్ హెచ్‌ఎం బుడుమూరు నారాయణమూర్తి, పూర్వ విద్యార్థులు కె.గిరిజాశంకర్, జి.విజయకుమార్ పాల్గొన్నారు.